జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం - ప్రజాల కోసం
## నిజామాబాద్
గురువారం 24 సెప్టెంబర్ 2024 www.prajajyothinews.com పేజీలు :04

## పాఠశాలలో తనిఖీ నిర్వహించిన జిల్లా విద్యాశాఖ అధికారి



**ప్రజాజ్యోతి జక్రాన్ పల్లి, :** జక్రాన్ పల్లి మండల కేంద్రంలోని కేజీబీవీ,మోడల్ స్కూల్ ను జిల్లా విద్యాశాఖాధికారి దుర్గాప్రసాద్ బుధవారం తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని, వంట గదిని, వంట సామగ్రిని పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం ఎస్ ఏ-1 పరీక్షల నిర్వహణ తీరును పర్యవేక్షించారు.



### ప్రజలకు మెరుగైన...
# వైద్య సేవలు అందించాలి

**దేగాం పి.హెచ్.సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ అన్ని పి.హెచ్.సీలలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని ఆదేశం**



**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో: నిజామాబాద్, అక్టోబర్ 23 :** ఆలూర్ మండలం దేగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వివిధ విభాగాలను సందర్శించి పనితీరును పరిశీలించారు. ల్యాబోరేటరీ లో రక్త పరీక్షలు నిర్వహిస్తున్న విధానాన్ని గమనించి, టెక్నీషియన్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యాధి నిర్ధారణ కోసం స్థానికంగానే యంత్రాలను వినియోగిస్తుండడాన్ని గమనించిన కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే తరహాలో జిల్లా వ్యాప్తంగా అన్ని పీ.హెచ్.సీలలో పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తన వెంట ఉన్న జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీని ఆదేశించారు. మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల నిర్ధారణ కోసం రాపిడ్ టెస్ట్ కిట్లు అందుబాటులో ఉన్నాయా అని పీ.హెచ్.సీ వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రసూతి గది, ఓపి, ఇన్ పేషంట్ వార్డులను సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. వాక్సిన్లను భద్రపరిచిన గదిని తనిఖీ చేసి, అవసరమైన ఔషధాలను శీతలీకరణలో ఉంచేందుకు ఫ్రిడ్జ్ లను వినియోగిస్తున్నారా లేదా అన్నది పరిశీలించారు. పాము కాటుకు గురైన వారికి వైద్య సేవలలో వినియోగించే యాంటీ వీనమ్ మెడిసిన్, అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించే ఆక్సిజన్ సిలిండర్లను ఎల్లవేళలా అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. కాగా, దేగాం ఆరోగ్య కేంద్రానికి సుమారు ఐదెకరాల సువిశాల విస్తీర్ణం కలిగిన ఆవరణ పచ్చదనంతో కూడి ఉన్నప్పటికీ, ఎక్కడికక్కడ పిచ్చి మొక్కలు, గడ్డి పెరిగిపోయి ఉండడాన్ని గమనించిన కలెక్టర్ ఒకింత అసహనం వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ఆరోగ్య కేంద్రాల పరిసరాలను శుభ్రం చేయించాలని అధికారులను ఆదేశించారు. మలేరియా, డెంగ్యూ, విష జ్వరాలు వంటి సీజనల్ వ్యాధులు తగ్గుముఖం పట్టినప్పటికీ, అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.



### 110 కేజీల గంజాయి
# పట్టివేత



**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో :**

నిజామాబాద్ నగరంలోని నాగారం చౌరస్తా ప్రాంతంలో 1.110 కేజీల గంజాయిని పట్టుకున్నట్లు ఎక్సైజ్ ఎస్ హెచ్ ఓ దిలీప్ బుధవారం తెలిపారు. ఎక్సైజ్ ఎస్ హెచ్ ఓ దిలీప్ తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ప్ ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ సోమిరెడ్డి సూచనల మేరకు జిల్లా రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి మల్లారెడ్డి ఆదేశాల మేరకు నిజామాబాద్ ఎక్సైజ్ ఎస్ హెచ్ ఓ దిలీప్ సిబ్బంది ఆధ్వర్యంలో నిజామాబాదు నాగరం నందు గంజాయి అమ్ముతున్నారు అనే సమాచారం మేరకు బుధవారం ఉదయం నాగారం చౌరస్తా దగ్గర లోని హనుమాన్ మందిరం వెనుక లో తనిఖీలు నిర్వహించగా (1.110)కేజీల ఎండు గంజాయి ఒక స్కూటీ పైన రవాణా చేస్తూ అమ్ముతుండగా పట్టుకున్నారు. ఈ దాడుల్లో ఒక వ్యక్తి నీ అదపు లో తీసుకొనే అతనే నీ విచరీచగా నగరంలోని నాగారం ప్రాంతానికి 80 క్వార్టర్స్ కు చెందిన సాజిద్ అలి అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామన్నారు. ఈ కేసులో సాజిద్ పై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఎన్ డి పి ఎస్ ఎన్ డి పి ఎస్ 1985 యాక్ట్ చట్టం ప్రకారం గంజాయి కలిగి ఉండటం,అమ్మడం, రవాణా చేయడం నేరం అని తెలిపారు. ఈ దాడులలోఎక్సైజ్ ఎస్ ఐ టి.సుష్మిత, సిబ్బంది ప్రభాకర్,షబ్బీరుద్దీన్,దారి సింగ్ , సునీల్,నిసార్ మియా పాల్గొన్నారు.

### లక్ష 25 వేల రూపాయల
## ఎల్ ఓ సి అందజేసిన ఎమ్మెల్యే



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి :** భీమ్ గల్ మండలం బడా భీమ్ గల్ గ్రామానికి చెందిన గంగామణి కి గుండె ఆపరేషన్ కోసం మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి బుధవారం ఎల్వోసీ అందజేశారు. నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స కోసం చేరడంతో ఈ విషయం స్థానిక ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి దృష్టికి తెచ్చారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి మెరుగైన చికిత్స కొరకు రూ 1లక్ష 25 వేల రూపాయల ఎల్వోసి ని మంజూరు చేయించారు. ఎల్వోసీ ని వారి కుటుంబ సభ్యులకు హైదరాబాద్ లో అందజేశారు. ఎల్వోసీ అంద జేసిన ప్రశాంత్ రెడ్డి మేలు మర్చి పోలేమని, జీవితాంతం ఆయనకు రుణపడి ఉంటామని కుటుంబ సభ్యులు అన్నారు . ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేములకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.


### జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా
## బాధ్యతలు స్వీకరించిన అంతరెడ్డి రాజారెడ్డి

*ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ :*

నిజామాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా అంతరెడ్డి రాజారెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వేద పండితులు పూజ నిర్వహించిన అనంతరం ఆయన చైర్మన్ సీటులో కూర్చున్నారు. మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి,ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్, డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్, మాజీ మంత్రి మండవ, సీనియర్ నాయకుడు అరికెల నర్సారెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు అంతరెడ్డినిఅభినం దించి శు భాకాంక్షలు తెలియజేశారు.



## గ్రంథాలయ చైర్మన్ సన్మానించిన కుటుంబ సభ్యులు



**ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ:** నిజామాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంత రెడ్డి రాజిరెడ్డిని బుధవారం తన కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. అంత రెడ్డి రాజిరెడ్డి నిజామాబాద్ గ్రంథాలయ చైర్మన్గా పదవి బాధ్యతలు స్వీకరించినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## గిరి రాజ్ కళాశాలలో బస్సు సౌకర్యం కల్పించాలని సంతకాల సేకరణ




**ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ:** భారత విద్యార్థి ఫెడరేషన్ నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గిరిరాజ్ కళాశాలలో విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని సంతకాల సేకరణ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జి జి కళాశాల యూనిట్ సెక్రటరీ చక్రి మాట్లాడుతూ.. గతంలో జి జి కళాశాలకు బస్సు సౌకర్యం ఉండేదని సంవత్సర కాలం నుండి జి జి కళాశాలకు బస్సులను పునరుద్ధరణ చేయలేదని బస్టాండ్ నుండి జి జి కళాశాల వరకు రవాణా సౌకర్యాన్ని వెంటనే కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాజకీయ నాయకులు జి జి కాలేజ్ ని అనేక మీటింగ్లకు వాడుకున్న జీజీ కాలేజీ పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు. జిజీ కళాశాల టైమింగ్స్ అనుగుణంగా ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వరకు బస్సులను నడపాలని, బస్సులు నడపకపోవడం వల్ల విద్యార్థులు అధిక ఆటో చార్జీల రీత్యా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జి జి కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని జి.జి కళాశాలను కాంగ్రెస్ ప్రభుత్వం 100 కోట్లతో అభివృద్ధి చేయాలని మరియు సకాలంలో స్కాలర్షిప్లు ఫీజు రియంబర్స్మెంట్ లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ జిల్లా కమిటీ సభ్యులు దినేష్, సుజిత్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## 29న నిజామాబాద్ కు బీసీ కమిషన్ బృందం రాక

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి

**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:**



**నిజామాబాద్, అక్టోబర్ 23 :** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంలో ఆసక్తి కలిగిన ఆయా రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు వీలుగా తెలంగాణ బీసీ కమిషన్ ప్రతినిధుల బృందం ఈ నెల 29న నిజామాబాద్ కు విచ్చేయనుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాకు సంబంధించి ఈ నెల 29 న నిజామాబాద్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కమిషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలో సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి, బీ.సీ వెల్ఫేర్ కమిషనర్లతో కూడిన బృందం ప్రజాభిప్రాయ సేకరణ జరుపనుందని వెల్లడించారు. అభిప్రాయాలు తెలియజేయాలనుకునే వారు రాతపూర్వక సమర్పణలు, అభ్యర్థనలను నేరుగా సమర్పించవచ్చని సూచించారు. వారి అభ్యర్థనలతో పాటు నిర్దేశిత నమూనాలో వెరిఫికేషన్ అఫిడవిట్ ఆరు సెట్లను తెలుగు లేదా ఆంగ్ల భాషలో ఇవ్వాల్సి ఉంటుందని, వారి వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం, మెటీరియల్, సాక్ష్యాలను, సంబంధిత కేసుల వివరాలను పేర్కొంటూ, సమర్పణలు, అభ్యర్థనలు, సలహాలు, ఆక్షేపణలను కమిషన్ కు నివేదించవచ్చని కలెక్టర్ సూచించారు.

### రైతు శ్రేయస్సు కోసం పాటిపడినప్పుడే సహకార సంఘాల లక్ష్యం నెరవేరినట్టు

# అవగాహన సదస్సులో వక్తలు





**ప్రజా ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ:** రైతు శ్రేయస్సు కోసం పాటిపడినప్పుడే సహకార సంఘాల లక్ష్యం నెరవేరినట్టు అని అవగాహన సదస్సులో వక్తలు తెలిపారు.నిజామాబాద్ జిల్లా డిసిసిబి ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అధ్యక్షతన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పి ఏ సి ఎస్ అధ్యక్షులకు,కార్యదర్శులకు ఒక రోజు అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిలుగా మాజీ మంత్రి బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ,రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోధన్ ఎంఎల్ఏ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. సహకార సంఘాలు అభివృద్ధి చెందాలంటే అధికారులకు పాలకవర్గాలకు మధ్య సంబంధం దగ్గరగా ఉండాలని అందరూ కలిసి పనిచేసి సంస్థను అభివృద్ధి వైపు తీసుకుపోవాలని ఆయన అన్నారు. సహకార సంఘాలు అంటే కేవలం వరి కొనుగోలు చేసి ఎరువులు అమ్మి కొనసాగించడం మాత్రమే కాదు అని కేవలం వరి కొనుగోలు ద్వారానే సంస్థల యొక్క మనుగడ కొనసాగదని ఆయన అన్నారు. సహకార సంఘాలలో ప్రతిపత్తి కాకుండా కమర్షియల్ వ్యాపారాలు చేసి సంస్థల యొక్క భవిష్యత్తును బలంగా చేయాలని ఆయన అన్నారు అదేవిధంగా రైతులకు ముఖ్యమైన సూచనలు ఎలాంటి విత్తనాలు వాడాలి ఎంత మోతాదు ఎరువు వాడాలి పొలంకు వచ్చిన రోగాలకు సంబంధించిన నివారణ చర్యలను కూడా శాస్త్రవేత్తలు మరియు అధికారులు రైతులకు తెలుపాల్సిన బాధ్యత వారి పైన ఉందని, అదేవిధంగా పంటలలో వరి మాత్రమే కాకుండా చెరుకు వంటివి కూడా సాగు చేసే విధంగా ప్రోత్సహించాలని ఆయన అన్నారు. వడ్ల కొనుగోలు విషయంలో ప్రతి సొసైటీలో బాధ్యతగా వ్యవహరించాలని 17 పర్సెంట్ తేమ శాతం వచ్చిన వడ్లను తీసుకోవాలని తడిగా ఉన్న ధాన్యాన్ని వాతావరణాన్ని బట్టి ఒకరోజు ఎండబెట్టి తీసుకోవాలని రైతులకు కూడా వాతావరణానికి అనుగుణంగా పంట పొలాలు కోతలు నిర్వహించాలని ఆయన అన్నారు. ప్రభుత్వం త్వరలోనే కొనుగోలు మొదలు పెడుతుందని ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ గోదాములు అన్ని నిండిపోయాయని ఇప్పుడు కొనుగోలు చేసిన వడ్లను నిలువ చేయడానికి గోదాంలు సమకూర్చిన తర్వాత ప్రభుత్వం వడ్లు కొనుగోలు చేస్తుందని ఆయన అన్నారు. అదేవిధంగా బోధన్ షుగర్ ఫ్యాక్టరీని త్వరలోనే తెరిపిస్తామని దాదాపు 200 కోట్ల వరకు బకాయిలను చెల్లించడం జరిగిందని రైతులు చెరుకు వైపు కూడా మోగ్గు చూపాలని చెరుకులో ఏ రకమైన విత్తనం వేస్తే ఏ విధంగా వస్తుందో శాస్త్రవేత్తలు వారికి సూచనలు తెలపాలని అధికారులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ.. సహకార సంఘాలు అభివృద్ధి జరగాలంటే కేవలం వరి కొనుగోలు మాత్రమే కాకుండా ఇతర వ్యాపారాలు కూడా చేయాలని ,చేపల పెంపకం కోళ్ల పెంపకం, పూల విక్రయం, పాలవిక్రయం వంటి వాటిలో సొసైటీలు పాల్గొని కొనుగోలు విక్రయాలు చేస్తే సొసైటీలకు లాభదాయకంగా ఉంటుందని ఆయన అన్నారు. రైతుల నుండి వ్యాపారులు పాలు కొనుగోలు చేసి అధిక శాతం నీళ్లు కలిపి ప్రజలకు అందిస్తున్నారని అలా కాకుండా రైతుల నుండి సొసైటీలు పాలు సేకరించి ప్రజలకు అందించడం ద్వారా సొసైటీలకు కూడా లాభంగా ఉంటుందని, అదేవిధంగా చేపలు పెంచడంలో గాని కోళ్లు పెంచడంలో గాని సొసైటీలు తమ వంతుగా వరి కొనుగోలు చేసిన విధంగా వాటిని కూడా కొనుగోలు చేసి సప్లయర్ గా ఉండడం ద్వారా సొసైటీలకు లాభాలు చేకూరుతాయని తద్వారా సొసైటీలు బాగుపడతాయని భవిష్యత్తులో కూడా ఇబ్బందులు రాకుండా ఉంటాయని ఆయన తెలిపారు. ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయం కావాలన్నా ముందుండి సహకరిస్తానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. సంస్థలు అభివృద్ధి చెందాలంటే అధికారులకు పాలకవర్గాలకు మధ్య సంబంధాలు దగ్గరగా ఉండాలని ఎక్కడో జరిగే కొన్ని చిన్న చిన్న తప్పుల వల్ల సహకార సంఘాల విలువలు తగ్గిపోతున్నాయని ,కానీ నిజానికి సహకార రంగాల పాత్ర ఎంతో కీలకమైనదని ఆయన అన్నారు. అదేవిధంగా సహకార సంఘాలు ఆర్థికంగా బలంగా కావాలంటే కేవలం వరి కొనుగోలుపై ఆధార పడకుండా ఇతర వ్యాపారాలు చేసి సంస్థను లాభాదాయకంగా చేయొచ్చని, కావున కామన్ సర్వీస్ సెంటర్లు ప్రతి సొసైటీలో ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందిస్తూనే సంస్థకు ఆర్థిక లాభం సమకూర్చే ప్రయత్నాలు చేయడం జరుగుతుందని, అందులో భాగంగా నవంబర్ 30వ తేదీన హైదరాబాద్ మరియు వరంగల్ శిక్షణ కేంద్రాలలో సొసైటీ కంప్యూటర్ ఆపరేటర్లకు కామన్ సర్వీసింగ్ సెంటర్ పై ట్రైనింగ్ నిర్వహించడం జరుగుతుందని. దీనికి ప్రతి సొసైటీ నుండి కంప్యూటర్ ఆపరేటర్లను ఆయా సొసైటీ అధ్యక్షులు విధిగా పంపించాలని అందరం కలిసి సహకార రంగాన్ని అభివృద్ధి చేసే దిశగా ముందుకు వెళ్దామని మానాల మోహన్ రెడ్డి తెలిపారు.సీ ఎస్ సి ద్వారా సేవలు అందించడం ద్వారా సొసైటీలు ఆర్థికంగా లబపడటమే కాకుండా సొసైటీ పరిధిలోని వారికి సేవలు అందించే విధంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ రమేష్ రెడ్డి ,డిసిఎంఎస్ చైర్మన్ తార చంద్ , మార్క్ఫెడ్ చైర్మన్ మర గంగారెడ్డి, వ్యవసాయ కమిషన్ మేంబర్ గడుగు గంగాధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి,రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ ఎండి అన్నపూర్ణమ్మ,డిసిసిబి డైరెక్టర్లు,డిసిఎంఎస్ డైరెక్టర్లు, వివిధ సొసైటీల అధ్యక్షులు కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం పట్ల అశ్రద్ధ పనికిరాదు

### - ప్రముఖ శ్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ అంకం భానుప్రియ



**ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ:** నిజామాబాదు నగరంలోని పాలిటెక్నిక్ కళాశాలలో బుదవారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆద్వర్యంలో ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ అంకం భానుప్రియ విద్యార్థినిలనుద్దేశించి మాట్లాడుతూ.. ఆరోగ్యం పట్ల అశ్రద్ద పనికిరాదన్నా రు.అనారోగ్యం కలిగితే సొంత వైద్యం చేసుకోకుండా డాక్టర్ ను సంప్రదించాలన్నారు.మహిళలను రక్తహీనత సమస్య వేదిస్తుందని పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఈ సమస్యను పరిష్కరించవచ్చని సూచించారు..క్యాన్సర్ పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆమె పేర్కొన్నారు. అనంతరం విద్యార్థినిల సందేహాలకు డాక్టర్ భానుప్రియ నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ బి.నరేష్,లయన్స్ జోన్ చైర్మెన్ జిల్కర్ విజయానంద్,ఉపాధ్యక్షులు పొలాస సత్యనారాయణ,కార్యదర్శి రవీంద్రనాథ్ గుప్త,కోశాధికారి రాఘవేంద్ర బాబు, పూర్వాధ్యక్షులు గంగాదాస్,పాలిటెక్నిక్ కళాశాల అలుమ్ని అధ్యక్షుడు బాల్ నర్సయ్య,లెక్చరర్ భారతి తదితరులు పాల్గొన్నారు.

# ముని్సపల్ ఔట్ సోర్సింగ్ కార్మికుల కనీస వేతనం రూ 26 వేలు అమలు చేయాలి

### బహుజన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (బిఎల్ టీయూ) రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్




**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మిక, ఉద్యోగులకు కనీస వేతనం 26,000 అమలు చేయాలని మృతి చెందిన కార్మిక ఉద్యోగి కుటుంబానికి 50 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని బహుజన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్-బిఎల్ టియు రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట జరిగిన ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఔట్ సోర్సింగ్ వాటర్ సప్లై స్ట్రీట్ లైట్స్, ఫిల్టర్ బెడ్స్, గార్డెన్స్, శానిటేషన్ డ్రైవర్స్ , శానిటేషన్ కార్మికులు, జవాన్లు తదితర సెక్షన్ల ఔట్ సోర్సింగ్ కార్మిక ఉద్యోగులు శ్రమ దోపిడికి గురవుతూ న్నారని దండి వెంకట్ ఆరోపించారు. మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ శంకర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ ఔట్ సోర్సింగ్ రంగంలో అత్యంత శ్రమ దోపిడికి గురవుతున్న బహుజన కార్మికులకు కనీస వేతనం 26 వేలు అమలు చేయాలని, విధి నిర్వహణలో మృతి చెందిన ఔట్ సోర్సింగ్ కార్మిక ఉద్యోగులకు యాభై లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆర్థికంగా అత్యంత వెనుకబాటుకు గురైన ఎస్సీ. ఎస్టీ బీసీ. మైనారిటీలకు చెందిన వారు కావడం వల్లే ఔట్ సోర్సింగ్ కార్మిక, ఉద్యోగులపై వివక్ష కొనసాగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బహుజన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నిజామాబాద్ కామారెడ్డి ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షురాలు సబ్బని లత, ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్, వాటర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కొమ్ము రాహుల్, కార్యదర్శులుఖ అయిబూ టి హరిష్ , బిఎల్ టీయూ జిల్లా నాయకులు డ్రైవర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శి పి. నవీన్, ఎం. ఎల్లయ్య, నాయకులు మోహన్ గౌడ్, ఆర్, మురళి, శ్రీశైలం, ఆర్.రాజేశ్వర్, శ్రామిక మహిళా సంఘం నాయకురాలు వేల్పూర్ నీలా, కృష్ణ, ప్రశాంత్, మధు, మున్సిపల్ కార్పొరేషన్ లో విధులు నిర్వహిస్తున్న అన్ని సెక్షన్లకు చెందిన వంద మంది కార్మికులకు పాల్గొన్నారు.

# మూడు రోజులు మాధవ నగర్ రైల్వే గేటు మూసివేత



**ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ :** నగరశివారులోని మాధవనగర్ రైల్వే గేటును మూడు రోజుల పాటు మూసివేయనున్నారు. ఈ నెల 24వ తేదీ రాత్రి 12 గంటల నుంచి 27వ తేదీ రాత్రి 11 గంటల వరకు మూసివేయనున్నట్లు రైల్వే అధికారులు పేర్కొన్నారు. మరమ్మతుల కారణంగా గేటును మూసివేస్తున్నట్లు తెలిపారు. ప్రయాణికులు బైపాస్ రోడ్డు మీదుగా వెళ్లాలని సూచించారు.

# రెండు కిలోల గంజాయి స్వాధీనం



**ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ:** బోధన్ పట్టణ శివారులోని బైపాస్ రోడ్ వద్ద 2.50కిలోల గంజాయిని ఎన్ఫోర్స్మెంట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. బైపాస్ వైకుంఠధామం వద్ద ఇద్దరు అనుమానితులు షేక్ బాబర్మియా, గుర్రాల శంకర్ను తనిఖీ చేయగా.. వారివద్ద 2.50 కిలోగ్రాముల గంజాయి దొరికింది. దీంతో పాటు బైక్, రెండు సెల్ ఫోన్లు సీజ్ చేసి బోధన్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఎస్హెచ్ఓకు అప్పజెప్పినట్లు వారు పేర్కొన్నారు.

## ఆర్మూర్ ఏఎంసి చైర్మెన్ గా ..

# సాయిబాబా గౌడ్

## పంతం నెగ్గించుకున్న వినయ్ రెడ్డి



**ప్రజా జ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** ఆర్మూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు సాయిబాబా గౌడ్ నియమితుల య్యారు. ఇందుకు సంబంధించిన అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి. దీపావళి అనంతరం ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా సాయిబాబా గౌడ్ను ఆర్మూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ రెడ్డి సత్కరించారు. ఆయన వెంట మామిడిపల్లి మాజీ సర్పంచ్ మారుతి రెడ్డి తదితరులున్నారు.





# ఈనెల 28న మాదిగల ధర్మయుద్ధ ఉమ్మడి జిల్లా మహాసభ

### - ఎం ఎస్ పి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు సరికెల పోశెట్టి



**ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ:** ఈ నెల 28న మాదిగల ధర్మయుద్ధ ఉమ్మడి జిల్లా మహాసభ కామారెడ్డి లో నిర్వహిస్తున్నట్లు ఎం ఎస్ పి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు సరికెల పోశెట్టి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారన్నారు. ఈ సందర్భంగా ఎంఎస్పి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు సరికెల పోశెట్టి మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అలుపెరుగని పోరాటం జరుగుతుంది. ఎస్సీ లో ఉన్నటువంటి 59 కులాలకు విద్యా ,ఉద్యోగ, సాంఘిక సంక్షేమ రంగాలలో వర్గీకరణ లేకపోవడం వల్ల 75 ఏళ్లుగా తీవ్ర అన్యాయం జరిగింది. అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో మాదిగ మాదికు ఉప కులాలు ప్రజలు సుదీర్ఘ ఆకాంక్ష నెరవేరిందని భావించారు. ఎస్సీ లో ఉన్నటువంటి అన్ని కులాలకు సామాజిక సమానత్వం రావాలంటే ఎస్సీ వర్గీకరణ అవసరమని భావించి ఆగస్టు1న ఎస్సీ వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వాలకు చేసుకోవచ్చంటూ రాష్ట్రాలకు అధికారాలు ఇవ్వడం జరిగింది. సుప్రీంకోర్టు తీర్పు వివరించిన తరుణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అసెంబ్లీ లో అన్ని రాష్ట్రాల కన్నా ముందే వర్గీకరణ అమలు చేస్తామని చెప్పారు. అలాగే ప్రస్తుతం ఉన్న నోటిఫికేషన్ లో అన్నిటిలో వర్గీకరణ అమలు చేస్తామని చెప్పారు, కానీ రెండు నెలలు కావస్తున్నా కాలయాపన చేస్తూ మాదిగలను మోసం చేస్తున్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ లో అలాగే ఉన్నత విద్య నోటిఫికేషన్ లలో ఈ వర్గీకరణ అమలు చేయకపోవడం వల్ల మాదిగ మాదిగ ఉపకులాలకు తీవ్రంగా నష్టం జరిగింది.ఈ తరుణంలో 30 వేల ఆకాంక్ష నెరవేరిందని అనుకున్న తరుణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను తప్పినందున తక్షణమే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను అమలు చేయాలని ఉద్యమ కార్యాచరణలో భాగంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అన్ని అనుబంధ సంఘాల రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నిర్వహించడం జరిగింది. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా అక్టోబర్ 25 నుండి 30 వరకు మాదిగల ధర్మయుద్ధ ఉమ్మడి జిల్లా మహాసభలు, నవంబర్ 4 నుండి 14 వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గ కేంద్రాలలో మరియు అన్ని మండల కేంద్రాలలో మాదిగల ధర్మ యుద్ధ దీక్షలు, నవంబర్ 16న దండోరా ధర్మ యుద్ధ రథయాత్ర కోదాడ నుండి మొదలవుతుంది అలాగే డిసెంబర్ 21న చలో హైదరాబాద్ మాదిగల ధర్మ యుద్ధ మహా ప్రదర్శన నిర్వహించబోతున్నాము అని తెలియజేశారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ రాష్ట్రంలో అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి వైఖరి నివసిస్తూ ఈ నెల 28న ఉమ్మడి జిల్లా మాదిగల ధర్మయుద్ధ ఉమ్మడి జిల్లా మహాసభ నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమానికి మందకృష్ణ మాదిగ వస్తున్నట్లు తెలిపారు.

### గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన

# అంతిరెడ్డి రాజిరెడ్డి






**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా అంతరెడ్డి రాజారెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వేద పండితుల మంత్రోచ్ఛరణాల మధ్య ఆయన చైర్మన్ సీటులో ఆసీనులయ్యారు. మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్, డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్, మాజీ మంత్రి మండవ, సీనియర్ నాయకుడు అరికెల తదితరులు అంతరెడ్డిని అభినందించారు.

### టీటీడీ కళ్యాణ మండపంలో సన్మానం

గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన అంతరెడ్డి రాజారెడ్డిని కాంగ్రెస్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం సన్మానించనున్నారు. కార్యక్రమానికి ఇన్ చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు హాజరుకానున్నారు.

## ఆర్టీఐ కమిటీ ఆధ్వర్యంలో  కొమరం భీమ్ జయంతి వేడుకలు

**ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ :**సమాచారకు చట్టం పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్  జిల్లాలో కొమరం భీమ్ జయంతి వేడుకలు వారోత్సవాలను ఘనంగా నిర్వహించామని ఆర్టీఐ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు కట్టా నరేశ్ కుమార్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొమరం భీమ్ ఆశయ సాధనలో మేము సైతం అంటూ పోరాట యోధుని ఆదర్శప్రాయుడైన కొమరం భీమ్ జయంతి వారోత్సవాలను ఘనంగా నిజామాబాద్ జిల్లాలోని అమరవీరుల పార్కులో  కొమరం భీంమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు కొమరం భీం ఆశయ సాధనలో స్ఫూర్తిని గుర్తు చేస్తూ జల్ జంగల్ జమీన్ పోరాట పటిమను స్మరిస్తూ ఆదివాసి హక్కుల కోసం అలుపెరగని యోధుడు కొమరం భీమ్ జయంతిని జరుపుకోవడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా ఆదివాసీ హక్కుల కోసం జాల్ జంగల్ జమీన్ పోరాటం కోసం ఎన్నో పోరాటాలు ఉద్యమాలు చేసి అటవీక జాతుల్లో చైతన్యాన్ని రగిలించి ఉద్యమ స్ఫూర్తిని దశ దిశల వ్యాప్తి చేసి ఆదివాసి గిరిజనుల పోరాటపటిమను  చరిత్రను ఆటవిక ప్రపంచం నుండి ఆధునిక ప్రపంచం వరకు అన్ని రంగాలకు విస్తరించిన జల్ జంగల్ జమీన్ ప్రకృతి పర్యావరణ ప్రేమికుడిగా భూ పోరాట ఉద్యమాలకు ఆద్యుడుగా నిలిచారు ఆదివాసి గిరిజనుల అణిచివేతను అక్రమ కేసులను  ఎదుర్కొంటూ ఎన్నో పోరాటాలను చేస్తూ ఇప్పటికీ ఆటవిక తెగలంటూ సామాజిక రాజకీయ ఆర్థిక విధానాలకు వెనుకవేస్తూ వెనుకబడిన ఆదివాసి గిరిజనులకు ఇకనైనా స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం కలిగించే విధంగా ప్రయత్నం చేయాలి ఆదివాసుల హక్కుల కోసం పోరాటం చేసిన కొందరు నాయకులు పై  అక్రమ కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురి చేశారు అట్రాసిటీ చట్టాన్ని నిరూ కరుస్తూ బాధితులైన ఆదివాసులకు తక్షణ న్యాయ సహాయం కూడా అందడం లేదు ఆదివాసుల దౌర్జన్యలు దాడులలో బలైన బాధితులకు ఆర్థిక ప్రోత్సాహం గానీ భూ పంపిణీ గానీ ఉద్యోగ ఉపాధి భద్రత గాని ఎటువంటి కార్యక్రమాలను అందించడం లేదు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదైన పరిష్కారంలో జాప్యం చేయడం ఇటువంటి చర్యలను తక్షణమే పరిష్కరించి న్యాయ సాయం అదే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు

తెలంగాణ ప్రభుత్వం ఆదివాసులకు పోడు పట్టాలు ఇవ్వాలని వ్యవసాయ పోడు గిరిజన భూములకు సంబంధించిన పట్టా పాస్ పుస్తకాలు ప్రతి గిరిజనుడికి



అందించే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని గతంలో మూడు ఎక్కడ భూమి ఇస్తానని ఇవ్వకుండా మోసం చేసిన కేసీఆర్ ప్రభుత్వం గద్దె దించి ప్రజా ప్రభుత్వానికి ప్రభుత్వానికి పట్టం కట్టిన ఆదివాసి గిరిజనులకు  రేవంత్ రెడ్డి సర్కార్ వెంటనే పోడు భూముల పట్టాలను మంజూరు చేసే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు   ఆదివాసి గిరిజనులకు డబల్ బెడ్ రూములు, ఇల్లు  మంజూరు చేయాలని  కేటాయించాలని  ఆయన పేర్కొన్నారు బిఈ కార్యక్రమంలో ఆర్టీఐ కమిటీ సమాచార హక్కు చట్టం పోరాట కమిటీ సభ్యులు, స్ఫూర్తి సేవ సొసైటీ సభ్యులు, అచ్చాన్న గారి రాజన్న, సయ్యద్ ఖదీరుద్దీన్, చైతన్య సోషల్ వెల్ఫేర్ సొసైటీ, ఛైర్మెన్ కోఎడి నరసింహులు, కళ శ్రీనివాస్, శ్రీరామ్ గౌడ్, సిదుగు శేఖర్, కట్టా నరేశ్ కుమార్ నాయక్ తదితరులు పాల్గొని జయంతి వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు

